సూర్య
18 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
ఆదివారం 5 జనవరి 2025 : పేజీలు 8

## మంత్రికి స్వాగతం పలికిన ఎస్.ఎం.పర్వీన్ తాజ్



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జూనియర్ కళాశాల విద్యార్థులకు డొక్కా సీతమ్మ పేరిట ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకం కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ములకలచెరువుకు విచ్చేసిన రాష్ట్ర రవాణా,క్రీడాయువజన శ్రామికశాఖ మంత్రి మండ్లిపల్లి రాంప్రసాద్ రెడ్డిని,నియోజకవర్గ ఇన్చార్జ్ దాసిరిపల్లి జయచంద్రారెడ్డికి రాష్ట్ర తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్ఎం పర్వీన్ తాజ్ పుష్పగుచ్చం అందజేసి ఘనస్వాగతం పలికారు. వారితోపాటు మధ్యాహ్న భోజనం కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో కూటమి ప్రభుత్వం సమూల మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తుందని కొనియాడారు.

### డొక్కా సీతమ్మ భోజన పథకాన్ని

## పటిష్టంగా అమలు చేయాలి



**-మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం ఇవ్వాలి**

**-వంటగది, పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలి**

**-రాజంపేట టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు**

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పటిష్టంగా అమలు చేయాలని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అధికారులకు సూచించారు. శనివారం రాజంపేట ఉర్దూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని పటిష్టంగా అమలు చేస్తోందని, అధికారులందరూ ఈ పథకంపై ప్రత్యేక దృష్టిసారించి ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం

మిగతా 2లో

### నీటి సమస్య పరిష్కారానికి

# ప్రత్యేక చర్యలు

**-కుమ్మరపల్లెలో శాశ్వత నీటి బోరు ప్రారంభోత్సవంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**రామాపురం మేజర్ న్యూస్:** రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాప్రసాద్ రెడ్డి అన్నారు. శనివారం రామాపురం మండలం, కుమ్మరపల్లె గ్రామంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గ్రామంలో వేసిన బోరుకు నూతన మోటార్ బిగించి స్విచ్ ఆన్ చేసి గ్రామానికి నీటి సరఫరా చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... కుమ్మరపల్లి గ్రామంలో చాలా రోజులుగా నీటి సమస్య అధికంగా ఉండేదని జరిగిందన్నారు. రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు మండలాలలో పర్యటించి నీటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించాలని

మిగతా 2లో

తెలుగుదేశం పార్టీ

# మీకు మీరే... మాకు మేమే...

**-నియోజకవర్గాలలో తెలుగు తమ్ముళ్ల తీరు**

**-మంట పెట్టి చోద్యం చూస్తున్న అధిష్టానం..**

**-సమన్వయానికి ప్రయత్నించకపోవడంపై సర్వత్ర విమర్శలు**

**-నలిగిపోతున్న కార్యకర్తలు,,,**

**-అధికారం వచ్చి 7 నెలలైనా అసంతృప్తిలోనే పసుపు సేన..**

అన్నమయ్య జిల్లా బ్యూరో

**మేజర్ న్యూస్:**అధికారంలోకి వచ్చిన వెంటనే కార్యకర్తలకు మంచి ప్రాధాన్యత ఇస్తాం, కార్యకర్తలను వేధించిన వారికి తగిన గుణపాఠం చెబుతాం అంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్నికల ముందర ఊదరగొట్టారు. అయితే ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ నాయకులను,

మీకు మీరే మాకు మేమే అంటూ పాతకాలం సినిమాలో పాటలాగా తెలుగు తమ్ముళ్లు నాయకుల మధ్య నలిగిపోతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ ప్రతిపక్షంలోనే ఉన్నామా అనేలా అనేక చోట్ల పరిస్థితి కనిపిస్తుంది. ఇందుకు ప్రధాన కారణం నాయకుల మధ్య సమన్వయం లేకపోవడం, అధిష్టానం నాయకుల మధ్య ఉన్న విభేదాలను పరిష్కరించేందుకు చొరవ చూపకపోవడమేనని పలు విమర్శలు వస్తున్నాయి. ఇంక కార్యకర్తల పరిస్థితి అయితే అసలు అధికారంలో ఉన్నామా అనే అనుమానాలు కలుగుతుంది. టిడిపి నాయకులు కార్యకర్తలు కంటే వైసీపీ నాయకులు, కార్యకర్తల పనులే ఎక్కువ జరుగుతున్నట్లు బహిరంగంగానే తెలుగు తమ్ముళ్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

కార్యకర్తలను వేధించిన వారిపై చర్యలు తీసుకోవడం మానేసి అలా వేధించిన వారికే మళ్లీ టిడిపిలో పెత్తనం ఇచ్చేలా వలసలు కొనసాగిస్తూ కొందరు నాయకులు రాజకీయం చేయడం పలువురు తెలుగు తమ్ముళ్ల మనసులను కలచివేస్తుంది. ప్రస్తుతం ప్రతి నియోజకవర్గం లోనూ నాయకుల మధ్య అనైక్యతతో కార్యకర్తలు మాత్రం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. అధికారం వచ్చి 7 నెలలు అవుతున్న సమస్యలను పరిష్క రించి నియోజకవర్గాలలో ఎటు వంటి సమస్యలు లేకుండా పరిష్కరించాల్సిన అధిష్టానం మంట పెట్టి చలికాస్తుకుం టుందని పలువురు తెలుగు తమ్ముల

మిగతా 2లో

# ఒకటవ వార్డులో ముమ్మరంగా రోడ్ల మరమ్మత్తు పనులు

**– హర్షం వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు**



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మదనపల్లి పట్టణం 1వ వార్డు నందు నియోజకవర్గ శాసనసభ్యులు మహమ్మద్ షాజహాన్ బాషా ఆదేశాలు మేరకు మరమ్మత్తు పనులు ప్రారంభించారు. శనివారం పట్టణ టిడిపి ఉపాధ్యక్షులు యర్రబల్లి వెంకటరమణా రెడ్డి,1వ వార్డు ఇంచార్జి కంచర్ల మల్లికార్జున నాయుడు, ఒకటవ వార్డు అధ్యక్షుడు డాన్స్ రెడ్డెప్పల పర్యవేక్షణలో పనులు జరిగాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సంక్రాంతి పండుగలోపు గోతుల రోడ్లు లేకుండా వాటికి పూర్తి స్థాయిలో మరమ్మత్తులు పూర్తి చేయాలన్న ఆదేశాల మేరకు స్పందించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచనలతో ఒకటో వార్డు నందు రోడ్లపై పడిన గోతులకు మరమ్మతులు పూర్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు.వార్డులో గల అన్ని రోడ్లపైన ఎక్కడ గుంతలు లేకుండా,సవ్యంగా రాకపోకలకు వీలుగా మరమ్మతులు పూర్తి చేస్తున్నట్లు స్పష్టం చేశారు.అంతే కాకుండా మురుగునీటి కాలువలు,తాగునీటి సమస్య,మౌలిక సదుపాయాల కల్పనపైన ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని,వాటిని త్వరలోనే చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు.ఒకటవ వార్డులో సమస్యలు లేకుండా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసే విధంగా ఎమ్మెల్యే దృష్టి సారించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో తిరుమల కృష్ణ,బి.రవి యాదవ్,ఎర్రమద్దు సుబ్బారెడ్డి,అశోక్ యాదవ్,ఎస్.కృష్ణ యాదవ్,బండ్లమీద రమణ,టైలర్ శ్రీనివాసులు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఎండిసి కార్మికులు రెండో రోజు నిరసన కార్యక్రమాలు



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** ఓబులవారిపల్లి మండలం మంగంపేట ఏపీఎండీసీ కార్మికులు వారి డిమాండ్స్ పరిష్కరించాలని రెండవ రోజుకూడా నినాదాలతో నిరసన కార్యక్రమాలు చేపట్టారు, ఈ కార్యక్రమంలో సీనియర్ కార్మిక నాయకుడు సిహెచ్ చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస రావు, ఆర్ వెంకటేష్, పోకూరు మురళి, చైతన్య,బండారు భాస్కర్,కుప్పాల సుబ్ర హ్మణ్యం, భాను ప్రకాష్, ధనలక్ష్మి మొదలగు నాయకులు 300 మంది కార్మికులు పాల్గొనడం జరిగినది సమస్యలు పరిష్కరించేంతవరకు ఈ సమ్మె కొనసాగిస్తామని కూడా వారు తెలపడం జరిగినది.



# అండర్ బ్రిడ్జి పనులు పరిశీలించిన వైసిపి నాయకులు



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు కే బుడుగుంటపల్లిలోని అండర్ బ్రిడ్జి పనులను వైస్ ఎంపీపీ ధ్వజ రెడ్డి, గుంతకల్ రైల్వే డి ఆర్ యు సి సి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి, కే బుడుగుంట పల్లి సర్పంచ్ దార్ల చంద్రశేఖర్, పట్టణ కన్వీనర్ రమేష్, సర్పంచ్ హరిక్రిష్ణ రెడ్డి ,అనంత రాజంపేట ఎంపీటీసీ మల్లి, వార్డ్ సభ్యులు కన్నయ్య, ఫరూక్, వైఎస్ఆర్సిపి నాయకులు. రైల్వే అండర్ బ్రిడ్జి పనుల స్థితి గతులను కాంట్రాక్టర్ ను అడిగి తెలుసుకోవడం జరిగిందని మీడియా వారికి తెలిపారు.





# 11ఎర్రచందన దుంగలు స్వాధీనం: నిందితుడు అరెస్ట్



**పీలేరు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం అటవీ అధికారి సంచార దల నిఘా విభాగం డిఎఫ్ఓ ఎం గురు ప్రభాకర్ కు వచ్చిన రహస్య సమాచార మేరకు శేషాచలం రిజర్వ్ అడవి ప్రాంతం నుండి తమిళనాడుకు అక్రమంగా ఎర్రచందనం తరలిస్తున్నారని సమాచారం రావడంతో అప్రమత్తమై మా సిబ్బందితో కలిసి పులిచెర్ల మండలం పులిచెర్ల గ్రామం వద్ద ఉదయం నాలుగు గంటల ప్రాంతంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా అటువైపుగా వేగంగా దూసుకొస్తున్న కారు అను మానస్పదంగా ఉండడంతో ఆపడానికి ప్రయత్నించగా కారుఅతివేగంగా ముందుకు దూసుకు వెళ్ళింది. చీకటిలో వాహనాన్ని వెంబడించే ప్రయత్నం లో కారు లోని ముగ్గురు నిందితులు వాహనం నుండి దూకి పరారయ్యారు. వాహనాన్ని వెంబడించగా సతీష్ అనే ముద్దాయిని అదుపులోకి తీసుకున్నాము. వాహనం తనిఖీ చేయగా అందులో 320 కేజీలు గల 11 ఎర్రచందన దుంగలు, వాహనంతో పాటు వాటి విలువ సుమారు 16 లక్షలు ఉంటుందని గురు ప్రభాకర్ తెలిపారు. ఈ దాడులలో ఎఫ్ ఆర్ వో చంద్రశేఖర్, ఎఫ్బిఓకే ప్రతాప్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.






## డొక్కా సీతమ్మ భోజన పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలి

**మొదటి పేజీ తరువాయి....**ఆహార పదార్థాలను విద్యార్థులకు ఇవ్వాలన్నారు. విద్యార్థులు ఇష్టపడి భోజనం చేసేలా పథకాన్ని మరింత పటిష్టంగా అమలు చేయాలని అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.ఉపాధ్యాయులు పాఠశాలల్లో మంచి పండుగ వాతావరణాన్ని ఏర్పాటుచేసి పిల్లలు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వంట సహాయకులు భోజనానికి ముందు వంట పాత్రలు, గిన్నెలు, గ్లాసులు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. విద్యార్థులు భోజనం తిన్న తర్వాత గిన్నెలు, గ్లాసులు భోజనశాలను శుభ్రపచాలన్నారు. వంట నిర్వాహకులు వంట నిర్వహణకు ముందు స్థానం చేసి యూనిఫామ్ ధరించి వంట చేయాలన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పటిష్టంగా అమలు చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. అంతకు ముందు జూనియర్ కళాశాల యాజమాన్యం విద్యార్థులతో కలిసి పార్లమెంట్ అధ్యక్షునికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ లవ కుమార్, ఎంఈఓ సుబ్బరాయుడు, రేవూరి వేణుగోపాల్, దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, అబూబకర్, మల్లెల సురేంద్ర యాదవ్, గుల్జార్ భాష, సతీష్ రాజు, కోవూరు సుబ్ర హ్మణ్యం నాయుడు, ఎస్కె కరీం, సూర్యనారాయణ రాజు, మేడా ముని, పాఠశాల కమిటీ చైర్మన్ అబ్దుల్ వాహెద్, తదితరులు పాల్గొన్నారు.

# విహారయాత్ర వాగేటి కోనలో విషాదం

రైల్వే కోడూరు (మేజర్) మేజర్ న్యూస్: రైల్వే కోడూరు మండల పరిధిలోని వాగేటి కోన పరిసర ప్రాంతాలలో ఉన్న అంద చందాలును చూసేందుకు తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నుండి ఆరుగురు బీటెక్ విద్యార్థులు అటవీ పరిసర ప్రాంతాలను చూసేందుకు విహారయాత్రగా రాగా అక్కడ కొన్ని అనుకోని సంఘటనలు ఎదురు కావడంతో ఒక విద్యార్థి నీటి కొలను లో మునిగి మృతి చెందినట్లు పోలీసుల ద్వారా సమాచారం తెలిసింది. అయితే తిరుపతి జిల్లా శ్రీకాళహస్తికి చెందిన ఆరుగురు విద్యార్థులు శేషాచలం అడవులను చూడాలనే ఉద్దేశంతో ఉల్లాసంగా బయలుదేరి అటవీ ప్రాంతంలో సంచరించి దారి తప్పిపోయిన సందర్భంలో తిరిగి వారి చేరిన ప్రాంతానికి రావడానికి ప్రయత్నంలో ఒక విద్యార్థి సాయి దత్త 26 ఈతరాని కారణంగా మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. అయితే ఈ సమాచారం పోలీసుల ద్వారా అటవీశాఖ అధికారులకు తెలియడంతో హుటాహుటిన ఆ ప్రాంతానికి చేరుకొని అటవీ శాఖ అధికారులు గాలింపు చర్యలు చేపట్టి ఎట్టకేలకు అడవిలో తప్పిపోయిన విద్యార్థులను గండం నుంచి తప్పించారు. అయితే హుషారుగా వచ్చిన ఆరుగురు విద్యార్థులలో సాయి దత్త మృతి చెందడం అత్యంత బాధాకరమని తోటి విద్యార్థులు కన్నీటి పర్యవంతమయ్యారు.

## నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

**మొదటి పేజీ తరువాయి....**వారికి సూచించడం జరిగిందన్నారు. దీంతో నీటి సమస్య ఉన్న గ్రామాలలో ప్రాధాన్యత క్రమంలో బోర్లు వేసి పైప్ లైన్ ద్వారా గ్రామాలకు నీటి సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో ప్రతి గ్రామంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, ప్రదీప్ రెడ్డి, రామాంజనేయ రెడ్డి, కోటిరెడ్డి, గాలివీటి సురేంద్ర రెడ్డి, దేవదర్శన్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వెంకటరమణ, పప్పి రెడ్డి హరినాథ్ రెడ్డి జీవన్ రెడ్డి, సహదేవ రెడ్డి పలువురు టిడిపి నాయకులు గ్రామ నాయకులు. పాల్గొన్నారు

## మీకు మీరే,,,మాకు మేమే,,,

**మొదటి పేజీ తరువాయి....**ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడైనా అధికార పక్షం ప్రతిపక్షానికి పోటాపోటీ ఆరోపణలు ప్రతి ఆరోపణలు ప్రత్యారోపణలు ఉంటాయి కానీ ప్రస్తుతం ప్రతిపక్షం పార్టీ నిశ్శబ్దంగా ఉంటూ అధికార పార్టీ నాయకుల మధ్య జరుగుతున్న ఆధిపత్య పోరును గమనిస్తూ ఎంజాయ్ చేస్తున్నారు. మరి ఒక్క నియోజకవర్గంలో ఒక్కొక్క సమస్య ఉన్నప్పుడు అధిష్టానం దృష్టిసారించి సమర్ధవంతమైన నాయకులకు ఆయా నియోజకవర్గాలను అప్పజెప్పి, కార్యకర్తలను ఒకే గూటికి వచ్చేలా చేస్తే భవిష్యత్తు బాగుంటుందని, అలా కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి సమస్యను పరిష్కరించకుండా చోద్యం చూస్తే మాత్రం పరిస్థితి దారుణంగా తయారవుతుందని, ఇప్పటికే నాయకులతో పాటు కార్యకర్తలు కూడా మీకు మీరే మాకు మేమే అనేలా తయారయ్యారని, ఇంకా నాలుగున్నర సంవత్సరం ప్రభుత్వం ఉంటుంది కాబట్టి ఆదిలోనే హంసపాదు అన్నట్లు పరిస్థితి తయారవ్వకుండా అధిష్టానం ఆలోచించి త్వరితగతిన నిర్ణయం తీసుకొని అన్నమయ్య జిల్లాలో అనేక నియోజకవర్గాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని పలువురు తెలుగుతమ్ములు కోరుతున్నారు.

### ప్రతిపక్షం లేదు,,, స్వపక్షమే ప్రతిపక్షం,,

అధికార పక్షానికి రాష్ట్రంలో ప్రతిపక్షం లేదు, స్వపక్షమే ప్రతిపక్షంలో మారి సొంత పార్టీ నాయకులు పైనే దుమ్మెత్తి పోయడం నేడు కొనసాగుతున్న సరికొత్త రాజకీయం. ఎక్కడైనా ప్రతిపక్షం వారు అధికారంలో ఉన్న పార్టీపై నాయకులపై ఆరోపణలు చేస్తారు. కానీ ఇక్కడ కుల మత ప్రాంత రాజకీయాలతో రాజకీయం ముడిపడి ఉండడంతో ఎవరికి నచ్చిన దారిలో వారు వెళ్తూ, అవతలి వారిపై దుమ్మెత్తి పోస్తూ ముందుకు వెళ్లడం చూస్తుంటే మరి రాజకీయం స్వలాభం కోసం నాయకులు ఏ దారిలో వెళ్తున్నారు అంతు పట్టడం లేదని పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. మరి స్వలాభం కోసం కార్యకర్తలను వేధించిన వారిని ఇబ్బంది పడ్డది వారు కానీ మేము కాదు అనేలా వ్యవహరిస్తూ పార్టీలోకి ఆహ్వానిస్తున్న నాయకులకు మరి కార్యకర్తల మనోభావాలు ఎలా తెలుస్తాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పరిస్థితి చేయి దాటక ముందే అధిష్టానం ఆలోచిస్తే అధికారం నిలబెట్టుకునే అవకాశం ఉంటుందనీ, లేదంటే తమిళనాడు రాష్ట్రం లాగా ఒక్కో ఎన్నికల్లో ఒక్కొక్కరికి అవకాశం వచ్చే అవకాశాలు ఆంధ్రప్రదేశ్లో మెండుగా ఉన్నట్లు పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# వైసీపీ జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీగా యర్రసాని నిరంజన్ రెడ్డి



చెన్నూరు మేజర్ న్యూస్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీగా చెన్నూరు మండలం ఉప్పరపల్లి గ్రామానికికి చెందిన యర్రసాని నిరంజన్ రెడ్డి నియామకం అయ్యినట్లు శనివారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా నియామకానికి సహకరించినటువంటి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డికి,కడప పార్లమెంటు సభ్యులు అవినాష్ రెడ్డికి,జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ్ రెడ్డికి,కమలాపురం నియోజకవర్గ ఇన్చార్జి నరేన్ రామాంజుల రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. అలాగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీనా మీద నమ్మకం ఉంచి జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీగా నన్ను నియమించడం వల్ల మరింత బాధ్యతతో పార్టీ అభివృద్ధి కోసం నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

# వై.సి.పి. ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీగా కోళ్ల భాస్కర్



పులివెందుల అర్బన్, మేజర్ న్యూస్ : గత 40 సంవత్సరాల నుండివై యస్ కుటుంబానికివైస్సార్ కాం గ్రెస్ పార్టీని నమ్ముకొని, పార్టీ కార్యకర్త గా విశ్వా సంతో ఉంటున్న నాకు వై.సి.పి. ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ నియమించడం ఆనందంగా ఉందని కోళ్ల భాస్కర్ అన్నారు.ఈ సందర్భంగా కోళ్ల భాస్కర్ మాట్లాడుతూ మాదిగ సామాజిక వర్గానికి పెద్దపీట వేయాలన్న సంకల్పము తో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయ స్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, కడప పార్లమెంట్ సభ్యులు, అవినాష రెడ్డి రాష్ట్ర ఎ స్సీ జనరల్ సెక్రటరీ గా ప్రకటించారని అన్నారు. నాకు పదవి రావడానికి సహకరించిన. వై యస్. అవినాష్ రెడ్డి కి. వై యస్ భాస్కర్ రెడ్డి కి రాష్ట్ర అధికార ప్రతినిది ఎస్. సతీష్ కుమార్ రెడ్డి కి తొండూరు మండల వైస్సార్ సీపీ ఇంచార్జి వై యస్ మదన్మోహన్ రెడ్డి. వై ఎస్. మనోహర్ రెడ్డి దేవి రెడ్డిశివశంకర్ రెడ్డి. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప.అందరికి హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేశారు . నా మీద నమ్మకం తో రాష్ట్ర జనరల్ సెక్రటరీ. ఇచ్చిన నదుకు వైస్సార్సీపీపార్టీ కోసం రెట్టింపు ఉత్సహం తో పని చేస్తాను అని అన్నారు.

# హైందవ శంఖారామ సభకు వెళ్ళిన భక్తులు

## పచ్చజెండా ఊపి ప్రారంభించిన బిజెపి శశిభూషణ్ రెడ్డి




సింహాచలం, మేజర్‌న్యూస్ : విజయవాడ హైందవ శంకరామ సభకు సింహాద్రి మండలం నుంచి దాదాపు 50 మంది దాకా బయలుదేరారు. ఇంతకుముందు చౌడేశ్వరి దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భానుకోట క్షేత్ర శివయ్య స్వామి, మరియు బిజెపి జిల్లా అధ్యక్షులు వంగాల శశి భూషణ్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హిందువులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సేవా పథకం యొక్క ప్రత్యేక శిభిరము ప్రారంభోత్సవ కార్యక్రమం




పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల లోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలకు చెందిన నాల్గవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు "జాతీయ సేవా పథకం" లో భాగంగా ఏడు రోజుల పాటు అనగా 04 జనవరి నుండి 10 జనవరి వరకు పులివెందుల మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో ప్రత్యేక శిభిరాన్ని నిర్వహించనున్నారు. అందులో మొదటి రోజులో భాగంగా జాతీయ సేవా పథకం యొక్క "ప్రత్యేక శిభిరము ప్రారంభోత్సవ కార్యక్రమం" 04 జనవరి అనగా శనివారం జరిగింది. ఈ కార్యక్రమం అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డాక్టర్. జి. కిశోర్ బాబు, అసోసియేట్ డీన్, వ్యవసాయ కళాశాల, పులివెందుల, విశిష్ట అతిధిగా టి. మారతమ్మ, ప్రధానోపాధ్యాయురాలు, జిల్లా పరిషత్ హైస్కూల్, బ్రాహ్మణపల్లి మరియు అతిధిగా గంగా మహేశ్వర రెడ్డి , వార్డు కౌన్సిలర్ విచ్చేసారు. ఈ సందర్భంగా జాతియ సేవా పథకము కార్యక్రమ అధికారి డాక్టర్. జయమ్మ మాట్లాడుతూ ప్రత్యేక శిభిరంలో భాగంగా ఏడు రోజులు జరగబోయే వివిధ కార్యకలాపాల వివరాలు తెలిపి, కళాశాల దత్తత గ్రామంలో ప్రత్యేక శిభిరాన్ని నిర్వహించటం ఆనందంగా ఉందన్నారు. అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ మాట్లాడుతూ తమ కళాశాలకు చెందిన నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు గ్రామస్థులతో మమేకం అయ్యి వారి సమస్యల పరిష్కారానికి తమ వంతుగా ప్రయత్నిస్తారని గ్రామస్థులకు తెలియచేసారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన డాక్టర్. కిశోర్ బాబు నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు చేసే జాతియ సేవా పథకం యొక్క గొప్పదనం మరియు ఆవశ్యకత గురించి సభలో ప్రసంగించారు. విశిష్ట అతిధి మారతమ్మ మరియు గౌరవ అతిధిగా వచ్చిన శ్రీ గంగా మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల వారు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో స్నేహిత అమృత హస్తం వ్యవస్థాపక అధ్యక్షులు రాజు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు కార్యక్రమాన్ని ఉద్దేశించి సభలో మాట్లాడారు. మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా కళాశాల నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు గ్రామంలోని సమస్యలు, వారి జీవన విధానం మీద సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి గ్రామస్థులు, కళాశాల జాతియ సేవా పథకము కార్యక్రమ అధికారి డాక్టర్. జయమ్మ, కళాశాల అధ్యాపకులు శ్రీమతి అరుణ, డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్. రాజేష్, ఇంజినీర్ నజ్మా, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ జాకీర్ బాషా, పీ.డి డాక్టర్. రాజశేఖర్, నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# దోమల నివారణకు ఆయిల్ బాల్స్ విడుదల

## సబ్ యూనిట్ అధికారి: సిద్దయ్య



పులివెందుల రురల్, మేజర్‌న్యూస్ : పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తుమ్మలపల్లె, పులివెందుల అర్బన్ పరిధిలోని జయమ్మ కాలనీ లో నీరు నిలిచిన ప్రదేశంలో దోమల నివారణ కోసం ఆయిల్ బాల్స్ వదిలినట్లు సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య తెలిపారు. వారు మాట్లాడుతూ జిల్లా మలేరియా అధికారి శ్రీమతి. మనోరమ ఆదేశాలు ఇవ్వడంతో ఇందుకోసం అవసరమైన ఆయిల్ బాల్స్ తయారు చేయించినట్లు తెలిపారు. శనివారం ఆయిల్ బాల్స్ ను మురుగునీటిలో, వర్షపు నీరు చేరే ప్రదేశాల్లో వైద్య సిబ్బందితో వేయించినట్లు తెలిపారు. నీరు నిలిచిన ప్రదేశాల్లో, పెద్ద పెద్ద మురికి కాలువలో దోమల నివారణ చర్యల్లో భాగంగా దోమల లార్వా (గుడ్డు) ని నివారించేందుకు ఆయిల్ బాల్స్ వేశారు. ఇలా చేయడం వల్ల ఆయిల్ బాల్స్ నుండి ఆయిల్ అనేది విడుదల అయ్యి దాని యొక్క చమురు నీటి పైన ఒక చిన్న పొర లాగా ఏర్పడి దోమల యొక్క లార్వా పుట్టుక దశలోనే తొలగించ బడుతుందని తెలిపారు. ఆయా ప్రదేశాల్లో పదుల సంఖ్యలో ఆయిల్ బాల్స్ ను వదిలినట్లు వారు వివరించారు. దోమల నివారణ కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వారు ఇప్పటికే పలు గ్రామాలలో అయిల్ బాల్స్ చేయించినట్లు వివరించారు. ప్రజలు కూడా తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా, చెత్తాచెదారం మురికి కాల్వలో ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రజలు సహకరించాలని సిద్దయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు సునీతా, ప్రశాంతి ఆశా కార్యకర్తలు సురేఖ, పద్మావతి పాల్గొన్నారు.

# డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ

## విద్యార్థులు పరీక్ష ఫలితాల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి





వేంపల్లి మేజర్ న్యూస్ : పులివెందుల నియోజకవర్గం వేంపల్లి మండలం లోని స్థానిక గవర్నమెంట్ ఉర్దూ జూనియర్ కాలేజీలో ఇంటర్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థినీ విద్యార్థులకు భోజనాలు వడ్డించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకొవాలని పిలుపు నిచ్చారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థ లో విప్లవాత్మక మార్పులు చేస్తుందని తెలిపారు. కళాశాలకు సంబంధించిన సకల సౌకర్యాలను కల్పించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు పరీక్ష ఫలితాల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని అయన ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రసాభాసగా మండల సర్వ సభ్య సమావేశం

## సర్వసభ్య సమావేశంలో సమస్యలపై గళం విప్పిన ప్రజా ప్రతినిధులు,





చెన్నూరు మేజర్ న్యూస్ : మండల పరిషత్ కార్యలయంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన మండల సర్వ సభ్య సమావేశం రసాభాసగా ముగి సింది. ఈ సమావేశంలో పలు శాఖలు చేపట్టిన అభివృద్ధి,ప్రగతిని చదివి వినిపించారు. ఈ సందర్భంగా పలువులు సభ్యులు సమస్యలపై అధికారులను నిలదీశారు. జాతీయ రహదారి అధికారులు సంవత్సరాలు గడుస్తున్నా పార్టీలు మారిన,గత సమావేశాల్లో శాసనసభ్యులు చెప్పిన కూడా ఇంత వరకు బస్సు షెల్టరు,అప్రోచ్ రోడ్లు పనులు మొదలు పెట్టలేదంటే వారు చేస్తున్న నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణా లు పోతున్న కూడా జాతీయ రహదారి అధికారులలో చలనం లేదని ప్రతి సమావేశంలో ఏదో ఒక సాకు చెప్పి అదోచేస్తాం ఈదో చేస్తామని వెళ్ళిపో తున్నారే తప్ప ప్రజలు పడుతున్న అవస్థలు పట్టించుకోలేదని ఆవే దన వ్యక్తం చేశారు. బస్ షెల్టర్ నిర్మాణానికి దాతలు వచ్చి నిర్మాణం చేప డతామన్న కూడా కనీసం పర్మిషన్ ఇవ్వడం కూడా ఇవ్వలేని స్థితిలో హైవే అధికారులు ఉన్నార న్నారు. ప్రమాదాల వల్ల ప్రజల ప్రాణాలు పోతే హైవే వారు బాధ్యత వహించా లన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పనులు చేప ట్టాలని లేకపోతే పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున జాతీయ రహదారిపై ధర్నా చేపడతామని హెచ్చరించారు. ప్రజాప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సంబంధిత అధికారి తన పరిధిలో లేదని పీడీ పరిధిలో ఉన్నాయంటూ సమాధానం చెప్పడంతో ప్రజాప్రతినిధులు మండిపడ్డారు. అయితే సమావేశానికి పీడీ నే పిలిపించాలని వారంతా అనడంతో సమావేశంలో కొంతసేపు రసభసాగా సాగింది. అలాగే కేసీ కెనాల్ స్థలాల్లో అక్రమ కట్టడాలు కట్టేంత వరకు సంబంధిత అధికారులు ఏమిచేస్తున్నారని ప్రశ్నించారు. కేసి కెనాల్ పొడవునా ఇష్టారాజ్యంగా పగలగొట్టి పైపులు వేసుకుంటున్నారని వాటిపై దృష్టి సారించాలన్నారు. కోళ్ల,చేపల వ్యర్థాలను కేసి కాలువలో పడేస్తున్నారని వాటి వల్ల నీరు కలుషితం అయ్యి రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని కాలువలో వ్యర్థాలు వేయకుండా చూడాలని సభ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ మం డలంలో ఉన్న సమస్యల పరిష్కారానికి అధికారులంతా చిత్తశుద్ధితో పనిచేయా లన్నారు. కేసీ కెనాల్ భూముల ఆక్రమణలపై అధికారులు ఒక కమిటీగా ఏర్పడి చర్యలు తీసుకోవాలన్నారు. కెసి కాలవ పొడువునా కంచే వేయాలని అధికారులను ఆదేశించారు. జగనన్న లేఔట్‌లో గృహ నిర్మాణాలకు డబ్బు చెల్లించిన లబ్ధిదారుల ఇళ్లను త్వరగా పూర్తిచేసి వారికి పంపిణీ చేసే విధంగా చూడాలని ఆదేశించారు. అంతేకాకుండా కంటైన్మెంట్ అయిన గృహలకు తిరిగి మరల మంజూరయ్యే అవకాశము ఉందా లేదని గృహ నిర్మాణ శాఖ ఏఈని అడిగి తెలుసుకున్నారు. సమావేశానికి హాజరుకాని అధికారుల పై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. సమావేశంలో మండల ఉపాధ్యక్షులు ఆర్ ఎస్ ఆర్ చిన్న,డిసి అధ్యక్షులు తాడిగొట్ల వెంకట సుబ్బారెడ్డి,ఈఓపిఆర్డి సురేష్ బాబు, డిప్యూటీ తహసీల్దార్ వెంకటరమణ,ఎంఈఓ గంగిరెడ్డి, ఏఈలు మినీల్, మల్లికార్జునరావు ,ఏవో శ్రీదేవి,ఏపీఓ శైలజ, హార్టికల్చర్ అధికారి జ్యోతిర్మయి, పశువైద్యాధికారి ఉపేంద్ర,వైద్యాధికారి చెన్నారెడ్డి,సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వంకలో పడి వ్యక్తి మృతి



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని రోటరీ పురం వద్ద ఉన్న వంకలో పడి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకోవడం జరిగింది. వివరాలకు వెళితే అటుగా వెళుతున్న స్థానికులు గమనించి ఎవరో వ్యక్తి ఒంకలో పడ్డారన్న విషయం తెలుసుకొని పోలీసులకు సమాచారం ఇవ్వగా ఘటన స్థలానికి పోలీసులు చేరుకుని పూర్తి వివరాలు సేకరించడం జరుగుతుందని తెలియజేశారు.

# ఆంజనేయుని దర్శించుకున్న జడ్పీ సీఈవో



వేంపల్లె, మేజర్ న్యూస్:చక్రాయపేట మండలంలోని గండి క్షేత్రంలో శ్రీ వీరాంజనేయ స్వామిని జిల్లా పరిషత్ సీఈవో ఓబులమ్మ దర్శించుకున్నారు. శనివారం ఆలయ అర్చకులు కేసరి, రాజా స్వామి అయ్యంగార్ లు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శాలువా కప్పి సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం గండి క్షేత్రంలో ప్రస్తుతం ఉన్న వాటర్ ట్యాంక్ సామర్థ్యం 50వేల లీటర్లు మాత్రమే ఉందని భక్తుల సౌకర్యార్థం లక్ష లీటర్లకు పెంచి ఓవర్ హెడ్ ట్యాంక్ ను జిల్లా పరిషత్ నిధులతో నిర్మించాలని ఆలయ అధికారులు కోరారు అందుకు ఆమె సానుకూలంగా స్పందించి ఒక నివేదికను తయారు చేసి పంపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ వెంకటసుబ్బయ్య, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రామన్నతులపల్లి గ్రామంలో లోమడ గురుడు మృతి



లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని రామన్నోతలపల్లి గ్రామంలో డిసెంబర్ 31 రోజున ఆ గ్రామంలో యువకుల మధ్య ఘర్షణలకు దిగి గొడవలు జరిగి లోమడ గురుడు (18) గురుడు గాయాల పాల కావడంతో వారి తల్లిదండ్రులు హటావోటిన పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా సీరియస్‌గా ఉంది రిమ్స్కి వెళ్ళమని డాక్టర్లు తెలపగా రిమ్స్ లో డాక్టర్లు ఇక్కడ కూడా ట్రీట్మెంట్ లేదు కర్నూలు తీసుకువెళ్లండి అనగా కర్నూల్ ప్రైవేట్ హాస్పిటల్ కి తీసుకువెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ ఉండగా లింగాల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్టు ఎస్సై మధుసూదన్ రావు తెలిపారు. వారి వివరాల ప్రకారం లోమడు సూర్యుడు ఫిర్యాదు మేరకు డిసెంబర్ రాత్రిఇంటి ఆలస్యంగా రావడంతో తల్లిదండ్రులు మందలించడంతో పురుగుల మందు సేవించి ఆత్మహత్య ప్రయత్నం చేసినట్టు పోలీస్ స్టేషన్లో జనవరి 2వ తేదీ ఫిర్యాదు చేశారని వారు అన్నారు. లోమల గురుడు హాస్పిటల్లో చికిత్స పొందుతూ జనవరి 3వ తారీకు మరణించినట్టు తెలిపారు. మృతదేహాన్ని ఇంటికి తీసుకురావడంతో వారి బంధువులు తల్లిదండ్రులు మళ్లీ రెండోసారి పోలీస్ స్టేషన్ కు వెళ్లి కొందరు యువకులు కొట్టడంతోనే గురుడు చనిపోయినట్టు మళ్లీ కేసు నమోదు చేశామన్నారు. ఎస్సై మధుసూదన్ రావు మాట్లాడుతూ పోస్టుమార్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని అన్నారు.

# మహిళలకు ఆదర్శప్రాయులు సావిత్రిబాయి పూలే

### విద్యార్థి సంఘం నాయకులు జయవర్ధన్, జగదీష్,నాగరాజు



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ మహిళల హక్కుల కోసం బాలి కల విద్యా కోసం కుల నిర్మూలన కోసం పోరాటం సాగించిన వీరవనిత సావిత్రి బాయి పూలే అని అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్, ఆల్ ఇండియా స్టూడెంట్ యూనియన్ నాయకులు జగదీష్,నాగరాజు పేర్కొ న్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా స్థానిక ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కార్యాలయం నందు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని పీడి త వర్గాల ప్రజల హక్కుల కోసం ముఖ్యంగా మహిళల కోసం మరియు బాలికల విద్యా కోసం నడుం బిగించి పోరాటం సాగించి పాఠశాలలను స్థాపించి పేద ప్రజల జీవితాలలో వెలుగును నింపిన వీర వనిత సావిత్రిబాయి పూలే అని వారు కొనియాడారు. సమాజంలో పేద ప్రజలను విద్యకు దూరం చేసే కాలంలో ప్రతి ఒక్క మహిళ బాలికలు విద్యనభ్యసించాలి అని ఆమె సంకల్పించి అవమానాలు చీదరింపులు ఎదుర్కొని విద్యతోనే భవిష్యత్తు ఉంటుందని లోకానికి చాటి చెప్పిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని వారు పేర్కొ న్నారు కార్యక్రమంలో మహిళ నాయకురాలు అరుణ కుమారి అఖిల భారత విద్యార్థి బ్లాక్ జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

చక్రాయపేట, మేజర్‌న్యూస్:గ్రామీణ ప్రాంత ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని లక్కిరెడ్డిపల్లె జూనియర్ సివిల్ జడ్జి షేక్ పై జూన్నీసా పేర్కొన్నారు. శనివారం చక్రాయపేట మండలంలోని గంగారపు వాండ్ల పల్లి గ్రామంలో లక్కిరెడ్డిపల్లె మండలం లీగల్ సర్వీసెస్ అథారిటీ కమిటీ చైర్మన్ మరియు జూనియర్ సివిల్ జడ్జి ఆధ్వర్యంలో న్యాయ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు ప్రతి చిన్న సమస్యకు గలాటాలు చేసుకుని కేసులు పెట్టుకోకుండా సమస్యలను పరిష్కారం చేసుకోవాలన్నారు. ప్రతినిత్యము చట్టాలతో ప్రతి పౌరుడు జీవించాల్సి ఉంటుందని తెలిపారు. పేద ప్రజలకు ఉచిత న్యాయ సహాయం చేస్తామని చెప్పారు. వికలాంగులకు, మతిస్థిమితం లేనివారికి కూడా ఉచిత న్యాయ సహాయం చేస్తామని అన్నారు. పౌరులు చట్టాన్ని ఉల్లంఘిస్తే చట్టపరమైన కేసులు నమోదయితాయని తెలిపారు. సివిల్ మరియు క్రిమినల్ కేసులలో రాజయ్యే ఉత్తమ రాజమార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో




చక్రాయపేట మండల తహసిల్దార్ విజయ్ కుమారి, ఏ ఎస్ ఐ నాగరాజు, అడ్వకేట్ చెన్న కృష్ణ, టిడిపి మాజీ డీలర్ ఎరికల్ రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఐఐసి నిపుణుల చర్చ



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఇనిస్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐఐసీ) సహకారంతో ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఇన్నోవేషన్ డెవలప్‌మెంట్,టెక్నాలజీ రెడీనెస్ లెవెల్ (టీఆర్ఎల్),ల్యాబ్ టెక్నాలజీస్ అండ్ టెక్-బదిలీ యొక్క వాణిజ్యీకరణపై శనివారం నిపుణుల చర్చను నిర్వహించింది.ఈ కార్యక్రమానికి దాదాపు 350 మంది ఈసిఈ,సీఎస్ఈ, సీఎస్ఈ-ఏఐ మరియు ఏఐ అండ్ డీఎస్ బ్రాంచ్‌ల మూడవ సంవత్సరం విద్యార్థులు హాజరయ్యారు.ఇందులో భాగంగా ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఐడియా జనరేషన్,డిజైన్ మరియు ప్రోటోటైపింగ్,టెస్టింగ్ వాలిడేషన్,ఇటరేషన్ రిఫైనింగ్ ఇంప్లిమెంటేషన్ స్కేలింగ్‌పై దృష్టి సారించే ఆవిష్కరణల అభివృద్ధి ప్రక్రియపై కొన్ని అంశాలను అందించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్ బాబు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ (ఎంఓఈ) యొక్క ప్రధాన చొరవ అయిన ది ఇనిస్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐఐసీ) గురించి వివరించారు.బెంగళూరులోని ఎల్టిఐ మైండ్ ట్రీ లిమిటెడ్, ఒరాకిల్ ఈ.ఆర్.పి టెక్నికల్ ఆర్కిటెక్ట్ ఎం.రాఘవేంద్ర ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.కార్యక్రమంలో డాక్టర్ ఆర్ మహమ్మద్ షఫీ,హెచ్ఓడీ-ఏఐ అండ్ డీఎస్,డాక్టర్ కె.లక్ష్మయ్య,హెచ్ఓడీ-సీఎస్ఈ,డాక్టర్ఎం. రోషిణి,హెచ్ఓడీ-సీఎస్ఈ-ఏఐ,డీన్స్,వివిధ విభాగాల హెచ్ఓడీలు,ఫ్యాకల్టీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలి

– విశ్వం కళాశాల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి సూచనలు



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబీఏ ఎంసిఏ విద్యార్థులకు ఫ్రెషర్స్ డే ని ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డి.రమణారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చైర్మన్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వసతులను ఉపయోగించుకొని తమ కెరియర్ లో ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు.ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కార్పొరేటుకి దీటుగా నైపుణ్యాలను పెంచుకొంటే మంచి ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు.ఈ సంవత్సరం ఎంబీఏ మరియు బీటెక్ విద్యార్థులకు 10 లక్షల వరకు జీతం లభించిందని,వచ్చే సంవత్సరం ఇంకా మంచి ప్యాకేజీతో కంపెనీలు వస్తాయని తెలిపారు.ప్రస్తుతం స్వయం ప్రతిపత్తి హోదా రావటంతో ఇంకా మంచి కంపెనీలు వస్తాయని తెలిపారు.ఎంబీఏ రెండవ సెమిస్టరులో సి.దినేష్ 84.38 శాతం,కె.శశి 83 శాతం,పి.హసీనా తాజ్ 80 శాతంతో అకాడమిక్ టాపర్లుగా నిలిచి ప్రశంసాపత్రాలుఅందుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాలచైర్మన్ఎం.ప్రభాకర్‌రెడ్డి,ప్రిన్సిపాల్ డి.రమణా రెడ్డి,ఎంబీఏ హెచ్ఓడి డాక్టర్ జి.ఎల్.మీనాజ్, ఎంసిఏ హెచ్ఓడి డా.పాల్ భరత్ భూషణ్,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం విద్యార్థులకు వరం

– ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జూనియర్ కళాశాల విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనపథకాన్ని శనివారం మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా లాంఛనంగా ప్రారంభించారు.పట్టణంలోని స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆడబిడ్డలకు గోరుముద్దలు తినిపిస్తూ తమ ఆప్యాయతను చాటు కున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న నాణ్యమైన భోజనం ఇంటర్మీడియట్ విద్యార్థులకు అందించాలని మంచి ఉద్దేశంతో నేటి నుండి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంగా శ్రీకారం చుట్టిన మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. జూనియర్ కళాశాలకు ఎటువంటి అవసరమైన తాను ముందుండి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి,ఎంఈఓలు ప్రభాకర్ రెడ్డి,రాజగోపాల్,సిబ్బంది సేగు రెడ్డెప్ప రెడ్డి,శివ పార్వతి దేవి,మహమ్మద్ ఖాన్,తెలుగుదేశం పార్టీ నాయకులు షంషీర్,సంఘం హరి,గురు మంచు,శ్రీరామ వినోద్,ఆర్ఆర్ వీధి బాబా,చిన్న మహేష్,పెంచుపాడు స్వామి,సురేందర్ రెడ్డి,ఫోర్డ్ లలితమ్మ, పోతబోలు రెడ్డప్ప,విద్యార్థులు,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మాస్టర్ పాలెం యావిన్ జాస్పర్ పుట్టినరోజు వేడుకలు

– శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రముఖులు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఏపీఎస్ఆర్టీసీ సీ.సీ.ఎస్.బోర్డు మెంబర్ వినోద్ బాబు,జయపద్మలు కుమారుడు యావిన్ జాస్పర్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం రాత్రి మదనపల్లె పట్టణం,చిత్తూరు బస్టాండ్ సర్కిల్,బేబీ వెల్కం,రొటరీ క్లబ్ నందు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పలువురు చిన్నారినికి యావిన్ జాస్పర్ కు బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా టూ డిపో సెక్రటరీ మునికృష్ణ,నగరిమడుగు రమణ,సీ.సి.ఎస్ డెలిగేట్స్ కే.వెంకటకృష్ణ,కే.రెడ్డి బాషా,పలువరు ఏంప్లాయిస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినోద్ బాబు ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమం కోసం నిర్విరామకృషి చేస్తున్నాడన్నారు.విధులు పట్ల ఎంతో అంకితభావంతో పనిచేసే వ్యక్తి అని కొనియాడారు.ఆయన కుమారుడు యావిన్ జాస్పర్ ఉన్నత విద్యలను అభ్యసించి,భవిష్యత్తులో మంచిగా స్థిరపడి తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలని ఆకాంక్షిం చారు.అనంతరం వినోద్ బాబు మాట్లాడుతూ తన కుమారుడు జన్మదినానికి విచ్చేసి శుభాకాంక్షలు తెలిపిన తోటి ఆర్టీసీ ఉద్యోగులకు, మిత్రులు, బంధువులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ పాల్ చంద్రశేఖర్,మైఖేల్,పృథ్వీ,ప్రియాంక,రాజశేఖర్,విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.



# అధికారులు గుంతలు పూడ్చండి మహాప్రభో: ప్రయాణికులు ఆవేదన

**రైల్వే కోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ :** కడప నుండి రేణిగుంట వరకు కడప చెన్నై రహదారిలో ఓబులవారిపల్లె రోడ్డులో గుంతలు పూడ్చిబాగు చేస్తారా, గుంతలలో పడి మరణించిన తరువాతగుంతలోకిపంపుతారా అని ప్రయాణికులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు.కడప చెన్నై జాతీయ రహదారిలో రాజంపేట నుంచి రోడ్డు మార్గంలో ముఖ్యంగా అలాగే రైల్వే కోడూరు మండలం శెట్టి గుంట నుండి రేణిగుంట వరకు కూడా గుంతలు పూడ్చేందుకు ఎవరూ ముందుకు రావడం లేదని ప్రయాణికులు, వాహనదారులు, బైక్ మీద పోయె వారు ఆవేదనకు గురై, ప్రమాదాలుకు గురౌతున్నారు.తొలుతగా చిన్న చిన్న గుంతలుగా ఏర్పడి, పెద్ద పెద్ద గుంతలుగా తయారైన నాయిని ప్రయాణికులు వాపోతున్నారు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అధికారులెవరూ ముందుకు వచ్చి పనులు చేయ లేదని ప్రయాణికులు వాపోతున్నా, అమాయక ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నా, ప్రభుత్వం గానీ, ఎంపీ ఎమ్మెల్యేలు గానీ, నాయకులు గానీ, కనీసం కార్యకర్తలు కూడా పల్లె ప్రాంతాలలో పట్టించుకొనే నాథుడే లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.



# రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసమే సదస్సులు

– సబ్ కలెక్టర్ వైకోమ్ నదియా దేవి



**పుల్లంపేట,మేజర్ న్యూస్ :** రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని రాజంపేట సబ్ కలెక్టర్ వైకొమ్ నదియాదేవి తెలియజేశారు. శనివారం పుల్లంపేట మండలం తిప్పాయపల్లి గ్రామంలో జరిగిన రెవిన్యూ సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి స్వయంగా అర్జీలను స్వీకరించి, సమస్యలను అడిగి తెలుసుకుని, త్వరిత గతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుందని, కొన్ని సమస్యలు త్వరగా పరిష్కారం అవుతే మరి కొన్ని పరిష్కారం కావడానికి కొంత సమయం పడుతుంది అని, రెవిన్యూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు రెవిన్యూ అధికారులకు చేస్తారని, రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చే అర్జీలను వేగంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆమె మండల రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సదస్సులలో తహసీల్దార్ అరవింద్ కిషోర్,మండల సర్వేయర్ శ్రీ రాములు,రెవిన్యూ ఇన్స్పెక్టర్ సుశీల్,వీఆర్వో అరిఫ్,మరియు ఇతర అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# పోలి చెరువు అక్రమణలపై విచారణ చేపట్టాలి




**రాజంపేట రూరల్, మేజర్‌న్యూస్ :** రాజంపేట మండలం పోలి చెరువు ఆక్రమణలపై విచారణ జరిపి ఆక్రమణ తొలగించి చెరువుకు రక్షణ కల్పించాలని రాజంపేట తాహసిల్దార్ ను ప్రజలు కోరారు. శనివారం రాజంపేట మండలం,పోలి గ్రామపంచాయతీ పరిధిలోని పోలి చెరువు దాదాపు వందలాది ఎకరాల విస్తీర్ణం ఉండగా,గత వైకాపా ప్రభుత్వంలో వందల ఎకరాలు ఆక్రమణకు గురైందని,తక్షణమే పోలి చెరువు పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి కబ్జా దారుల నుండి చెరువును రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందని టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్ కోరారు. శనివారం నాడు పోలి రెవెన్యూ గ్రామ సదస్సు నందు మండల తాహసిల్దార్ కి వినతి పత్రం అంద ేజేశారు. అంతేకాకుండా కొండలను సైతం పిండి చేసి వందలాది ఎకరాలను ఆక్రమించుకున్నార న్నారు.చెరువులను సైతం ఆక్రమించుకుని, ఫినిషింగ్ ఏర్పాటు చేసుకున్నారని వీటన్నిటిపై విచారణ చేపట్టాలని ఎమ్మార్వోను కోరారు. అంతకుముందు ఎమ్మార్వో కు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించిన రైల్వేకోడూరు రూరల్ సీఐ వెంకటేశ్వర్లు

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు మండలం స్థానిక పోలీస్ స్టేషన్లో సూర్య నేటి దినపత్రిక కాలెండర్ను ఆవిష్కరించిన రైల్వే కోడూరు రూరల్ సిఐ వెంకటేశ్వర్లు చేతులు మీదుగా ఆవిష్కరించడం జరిగినది నిజాన్ని నిర్భయంగా రాసే పత్రిక నేటి దినపత్రిక సూర్యని ఆయన చెప్పడం జరిగింది అంతేకాకుండా నేటి దినపత్రిక సూర్య యాజమాన్యానికి జిల్లా ఇన్చార్జులకు ,రిపోర్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు.



# చమర్తి సహకారంతో జై హనుమాన్ క్రికెట్ టోర్నమెంట్

### క్రీడలతో మానసిక ఉల్లాసం

### టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్



**నందలూరు,మేజర్‌న్యూస్ :** రాజంపేట నియోజకవర్గం నందలూరు మండలం,టీవీ పురం గ్రామం నందు తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు సహకారంతో నిర్వహిస్తున్న జై హనుమాన్ క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య,,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ ,మదన్ మోహన్ హన్ పురం గ్రామ సర్పంచ్ చుక్క యానాది ప్రారంభించారు.ఈ సందర్భంగా ఇరువురు నాయకులు మాట్లాడుతూ మానసిక ఆనందం కోసం క్రీడలు అవసరమని అన్నారు. గ్రామాలలో ఇటువంటి టోర్నమెంట్ల వల్ల యువతలో ఐక్యత కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో టీ.వీ పురం టిడిపి గ్రామ అధ్యక్షులు శీను,టంగుటూరు సర్పంచ్ మెయిద్దీన్ యువ నాయకులు గంగనపల్లి శీను,హరి తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రోపాధ్యాయ సంఘం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

**పుల్లంపేట,మేజర్‌న్యూస్:** రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయు) నూతన సంవత్సర డైరీ మరియు క్యాలెండర్ ను స్థానిక మండల వనరుల కేంద్రం ఆవరణలో మండల విద్యాధికారులు జి. చక్రధర్ రాజు, డి. నాగ తిరుమలరావుఆవిష్కరించారు.ఈసందర్భంగావారుమాట్లాడుతూ రాష్ట్రోపాధ్యయ సంఘం సంఘం డైరీ మరియు జీవో ల పుస్తకం ఉపాధ్యాయులకు చాలా ఉపయోగకరంగా ఉందన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు జీవోల పై అవగాహనకలిగిఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్టియు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు బుదారపు నరేంద్రనాథ్, జిల్లా కౌన్సిలర్ ప్రసాద్ రెడ్డి, మండల అధ్యక్షుడు సయ్యద్ సర్తాజ్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి వి. సిద్దయ్య ఆర్థిక కార్యదర్శి ఎం. శివరాం ప్రసాద్, ఉపాధ్యక్షులు గౌస్, అశోక్ పాల్గొన్నారు.




# ప్రభుత్వ ఉత్తర్వులు తెలుగులో ఇవ్వడం హర్షణీయం

**రాజంపేట, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఇకనుంచి విడుదల చేసే అన్ని ఉత్తర్వులను (జీవోలు) ఇంగ్లీషుతోపాటు తెలుగులో కూడా ఉండేలా చర్యలు తీసుకోవడం ఎంతో హర్షణీయమని తెలుగు భాషా సంరక్షణ సమితి జిల్లా సహాయ కార్యదర్శి గంగనపల్లి వెంకటరమణ, రాజంపేట మండల శాఖ అధ్యక్షులు బొట్టా రామచంద్రయ్య నాయుడు, ఉపాధ్యక్షులు బి.వి. నారాయణ రాజులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఇటీవల విజయవాడలో జరిగిన 6వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలలో చేసిన తీర్మానాలను సంఘం ప్రతినిధులు రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేష్, సత్య కుమార్ యాదవ్ ల ద్వారా ప్రభుత్వానికి అందజేసారు.ఈమేరకు ప్రభుత్వం స్పందించి తెలుగు భాష సంస్కృతి వారసత్వాలకు సముచిత గౌరవం ఇచ్చే విధంగా ప్రభుత్వ ఉత్తర్వులన్నింటినీ తెలుగులో ఉండేలా చూడడం ప్రతి ఒక్క తెలుగు వాడు సంతోషించదగ్గ విషయమని వారు పేర్కొన్నారు.మున్ముందు తెలుగును పాలనాపరంగా అన్ని అధికారిక కార్యక్రమాలలోను, ఉత్తర ప్రత్యుత్తరాలలోనూ పాలకులు, అధికారులు వినియోగించి భాషను బ్రతికించుకోవడానికి తమ వంతు ప్రయత్నం చేయాలని వారు కోరారు.

# మేధో సంపత్తి హక్కులపై మిట్స్ కళాశాలలో వర్క్ షాప్

### – హాజరైన జయా ఐపీ వ్యవస్థాపకులు స్వర్ణ శ్రీవాస్తవ



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు ఆర్ అండ్ డి విభాగం వారు మేధో సంపత్తి హక్కులు (ఇంటెలెక్టుల్ ప్రాపర్టీ రైట్స్)పై శనివారం వర్క్ షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి న్యూఢిల్లీలోని సూక్ష్మ,చిన్న మరియు మధ్య తరహా సంస్థలు మంత్రిత్వ శాఖ,అసిస్టెంట్ డైరెక్టర్ – (ఐపీఆర్) సతీష్ కుమార్ మరియు ఐపీ సలహాదారు మరియు న్యాయవాది,జయా ఐపీ వ్యవస్థాపకులు స్వర్ణ శ్రీవాస్తవ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ (ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్) మేధో సంపత్తి అనేది మనిషి తెలివితేటలకు సంబంధించిన ఆస్తిగా భావిస్తారని,వీటిపై లభించే హక్కులకు చట్టపరమైన రక్షణ లభిస్తుందన్నారు. మేధస్సు లేదా తెలివితేటల ద్వారా మనుషులు సృష్టించిన వస్తువులు,ఇతర కష్టార్జితంపై అన్ని హక్కులు,దాని సృష్టికర్తకే ఉంటాయని,దీనిని వ్యక్తుల మేధస్సుకు లభించే కనిపించని ఆస్తిగా భావిస్తారన్నారు.మనదేశంలో చాలా రకాల మేధో సంపత్తి హక్కులు అమల్లో ఉన్నాయి. కాపీరైట్, పేటెంట్లు,ట్రేడ్‌మార్క్‌లు,ట్రేడ్ సీక్రెట్లు వంటివన్నీ ఈ విభాగంలో ఉంటాయన్నారు. ప్రస్తుతం ప్రపంచంలోని చాలా దేశాల చట్టాల్లో మేధో సంపత్తి హక్కులను చేర్చారు.న్యాయ వ్యవస్థల్లో దీనికి ప్రత్యేకమైన గుర్తింపు ఉందని ఆయన అన్నారు.మేధో వస్తువుల (ఇంటలెక్చువల్ గూడ్స్) సృష్టిని ప్రోత్సహించడమే మేధో సంపత్తి చట్టం (ఐపీ లా) ముఖ్య ఉద్దేశ్యమని,వ్యక్తులు కనిపెట్టిన లేదా సృష్టించిన వస్తువులకు లభించే గుర్తింపు, వాటి ద్వారా వచ్చే ఆర్థిక ప్రయోజనాలపై పూర్తి హక్కులు సృష్టికర్తలకే చెందాలని ఈ చట్టాలు చెబుతున్నాయన్నారు.విద్యార్థులు అధ్యాపకులు తమ తెలివితేటలతో సృష్టించే ఆవిష్కరణ, డిజైన్లు, చిహ్నాలు (సింబల్స్),పేర్లు, చిత్రాలు (ఇమేజెస్) వంటివి ఐపీఆర్ జాబితాలో ఉంటాయని,వీటికి వ్యక్తుల మనసు, తెలివితేటలు ప్రాణం పోస్తాయన్నారు.వీటి సృష్టికి సంబంధించిన ఐడియాలు కంటికి కనిపించవన్నారు.ఈ ఐడియాలనే మేధో సంపత్తి అంటారన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ తమ కళాశాల అధ్యాపకులకు ఇలాంటి విలువైన సమాసమాచారాన్నీ అందించిన అతిథులకు కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో అడ్వైసర్ ఆర్ అండ్ డి డాక్టర్ తులసీరామ్ నాయుడు,అసోసియేట్ డీన్ డాక్టర్ శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# హిందూ స్మశానవాటిక అభివృద్ధికి దాతల సహకారం భేష్

### – టిడిపి నాయకులు ఆర్.జె.వెంకటేష్ ప్రశంస



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** బసినికొండ పంచాయతీ,రామాచార్లపల్లె సమీపంలో సర్వే నెంబర్ 971లో 6.58 ఎకరాల స్థలంలో హిందూ స్మశాన వాటికి అభివృద్ధికి దాతలు ముందుకు రావడం హర్షణీయమని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు. శనివారం నిమ్మనపల్లె సర్కిల్ నందు దాతలు జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు రూ.50 వేలు,కౌన్సిలర్ నాగార్జున బాబు రూ.50 వేలు,బసినికొండ గ్రామకమిటీ అధ్యక్షులు పూలగంటి నటశేఖర్ రూ.25 వేలు,ఎన్.వి.ఆర్ సురేంద్ర రూ.10 వేలు,కంచర్ల రంగస్వామి నాయుడు రూ.10 వేలు విరాళాలను స్మశాన వాటికి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు డివి రమణకు ఆర్.జె.వెంకటేష్ సమక్షంలో అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు రోజుల క్రితం అతిపెద్ద హిందూ స్మశాన వాటిక అభివృద్ధి సమావేశానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరయ్యారని,అప్పుడు దాతలు స్మశాన వాటిక అభివృద్ధికి విరాళాలు ప్రకటించగా,నేడు నగదు రూపంలో అందజేయడం జరిగిందన్నారు.ముస్లింలు సైతం హిందూ స్మశాన వాటిక అభివృద్ధికి విరాళాలు ఇవ్వడం మదనపల్లెలో మతసామరస్యానికి ప్రతీకగా నిలిచారని కొనియాడారు.మరింత మంది దాతలు ముందుకు వచ్చి హిందూ స్మశాన వాటిక అభివృద్ధికి సహకరించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కత్తి లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లూయిస్ బ్రెయిలీ 216వ జయంతి



**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం ,దళవాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో నేడు బ్రెయిలీ జయంతి వేడుకలు జరిపారు.మొదటగా ఉపాధ్యాయులు,విద్యార్థులు బ్రెయిలీ చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఉపాధ్యాయులు రమణ మాట్లాడుతూ బ్రెయిలీ పట్టుదలకు మారుపేరు. కఠోర శ్రమకు, ఆదర్శ జీవితాలకు వన్నెలద్దినవాడు. వైకల్యాన్ని జయించి అనుకున్న పనిని సాధించిన మహనీయుడు అని, అంధుల అక్షర ప్రదాత,ఎంతో మంది అంధ వికలాంగులనువిద్యావేత్తలుగా, శాస్త్రవేత్తలుగాలి, పత్రికాధిపతులుగా, సంగీత కళాకారులుగా, చిత్రకారులుగా అనేక రంగాల్లో బ్రెయిలి లిపితో అగ్రభాగాన నిలిచేట్లు చేసిన వ్యక్తి.అనిప్రపంచంలోనీ అంధులందరికీ అక్షర జ్ఞానాన్ని ప్రసాదించిన శాస్త్రీయ వాది, మేధావి అయిన లూయిస్ బ్రెయిలీ అని,చదువుకోవాలనే పట్టుదలను తన తెలివితేటల్ని చూసి ఉపాధ్యాయులే ఆశ్చర్యానికి లోనయ్యేవారు అని,లూయిస్ బ్రెయిలీ కనిపెట్టిన లిపి ప్రస్తుతమున్న కంప్యూటర్ భాషకు వీలుగా రూపొందించ బడిందంటేనే లూయిస్ బ్రెయిలీ ముందు చూపు ఎంతో అర్థమవుతుంది.బ్రెయిలీ లిపి కనుగొనబడిన తర్వాత సమాచార రంగంలో అంధులకు విప్లవాత్మకమైన మార్పు వచ్చింది అని,మానసిక సామర్థ్యానికి వైకల్యం అడ్డుకాదని ఆత్మవిశ్వాసం ఉంటే ఏదైనా సాధించవచ్చున బ్రెయిలీ ప్రపంచానికి తెలిపారని,ఆయనను ఆదర్శంగా తీసుకుని పిల్లలు గొప్ప వారుగా ఎదగాలని అన్నారు.

# డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**నందలూరు మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన జూనియర్ కళాశాల విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకాన్ని శనివారం నందలూరు మండలం లుగల ప్రభుత్వ జూనియర్ కళాశాల లో రాజంపేట శాసనసభ్యులు మరియు అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం కళాశాలలో ఏర్పాటు చేయడం అనేది ఎంతో మంచి పరిణామం అని ఆయన అన్నారు. దూర ప్రాంతాల నుంచి వస్తున్న వారికి ఈ పథకం బాగా ఉపయోగపడుతుందని ఆయన అన్నారు ప్రభుత్వ కళాశాల లో బోధన సిబ్బంది చాలా అనుభవం కలిగిన వారిని వారు చెప్పే పాటలు బాగా చదివి మంచి స్థాయిలోకి రావాలని విద్యార్థులకు తెలిపారు. నందలూరు ప్రభుత్వ పాఠశాల కళాశాలకు మంచి పేరు ఉందని, ఈ కళాశాలలో చదివిన వారు ఐఏఎస్ లుగా రాష్ట్రానికి సేవలందించారని ఆయన గుర్తు చేశారు. ప్రిన్సిపల్ ఎంఈఓలతో కలిసి విద్యార్థినీ విద్యార్థులకు భోజనం వడ్డించారు.ఈకార్యక్రమంలోరమణరాజు సిబ్బంది పోలా రమణ రెడ్డి , మునఫ్ వైస్ చైర్మన్,విశ్వనాథ్ రెడ్డి,రమేష్‌నాయుడు,సుబ్బరాజు, నవీన్ శెట్టి,సూరి, కల్యాణ్ రెడ్డి ,దండు గోపి, జడ్పీటీసీ దాసరి పెంచలయ్య, గౌంటుమణి,శ్రీనువాసులుపాల్గొన్నారు.

రాజంపేట ఆండాళ్ భక్త సేవా సంఘం ఆధ్వర్యంలో

# శ్రీ గోదాదేవి శ్రీ మహాలక్ష్మీదేవి సమేత శ్రీ ప్రసన్న రంగనాధ స్వామి కళ్యాణం



**రాజంపేట, మేజర్‌న్యూస్:** రాజంపేట ఆండాళ్ భక్త సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ గోదాదేవి శ్రీ మహాలక్ష్మీదేవి సమేత శ్రీ ప్రసన్న రంగనాధ స్వామి కళ్యాణ మహో త్సవం వైభవంగా జరిగింది. రాజంపేట బైపాస్ రోడ్ లోని కళాంజలి గార్డెన్స్ లో ఈ కళ్యాణ కార్యక్రమం నిర్వహించారు.వేద పండితులు అక్కరాజు శశిధర్ శర్మ నేతృత్వంలో కళ్యాణ మహోత్సవం వేద మంత్ర ములతో మంగళ వాయిద్యాల మధ్య ప్రత్యేకంగా అమర్చిన వేదికపై స్వామివారు అమ్మ వార్లను స్వర్ణభరణా లతో,పట్టు వస్త్రాలతో వివిధ రకాల పుష్పాలతో నేత్రపర్వంగాఅలంకరించారు. గోవులు, అశ్వాలతో మంగళ వాయిద్యాల నడుమ నగర సంకీర్తన కావించారు. అన్నమా చార్య సంకీర్తనలతో భక్తుల గోవిందనామస్మరణల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. షోడశోపచా రములతో గోపూజ,తులసి పూజ,విష్ణు సహస్ర నామ పారాయణం,స్వామి వారికి అమ్మవారికి ఎదుర్కోలు మహోత్సవం అనంతరం శ్రీ గోదా మహా లక్ష్మి సమేత రంగనాథ స్వామి కళ్యాణం నిర్వహించారు.కళ్యాణంలో పాల్గొనే పెండ్లి కాని యువతీ,యువకులకు సర్వ దోష ములు తొలగి సత్వర వివాహం జరగాలని వారికి కళ్యాణ వేదిక వద్ద కళ్యాణ కంకణములు అంద జేశారు. ఈ సందర్భంగా భక్తులు వెంకటేశ్వరస్వామిగోదాదేవి,లక్ష్మీదేవి వేషధారణం లో ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా హైదరాబాద్ కు చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక గాయకులు తెలుగు గిన్నిస్ బుక్ రికార్డు గ్రహీత గురుశ్రీ వెంకటేశ్వర్లు కోటపాటి గోవింద దాసు తన బృందంతో అన్నమాచార్య సంకీర్తనలు ఆలపించారు.



# ఆంజనేయుని దర్శించుకున్న జడ్పీ సీఈవో



**వేంపల్లె మేజర్‌న్యూస్:** చక్రాయపేట మండలం లోని గండి క్షేత్రంలో శ్రీ వీరాంజనేయ స్వామిని జిల్లా పరిషత్ సీఈవో ఓబులమ్మ దర్శించు కున్నారు. శనివారం ఆలయ అర్చకులు కేసరి, రాజా స్వామి అయ్యంగార్ లు ఆలయ మర్యా దలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనం తరం ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శాలువా కప్పి సత్కరించి స్వామివారి తీర్థప్ర సాదాలను అందజేశారు. అనంతరం గండి క్షేత్రం లో ప్రస్తుతం ఉన్న వాటర్ ట్యాంక్ సామర్థ్యం 50వేలలీటర్లుమాత్రమే ఉందని భక్తుల సౌకర్యార్థం లక్ష లీటర్లకు పెంచి ఓవర్ హెడ్ ట్యాంక్ ను జిల్లా పరిషత్ నిధులతో నిర్మించాలని ఆలయ అధికా రులు కోరారు అందుకు ఆమె సానుకూలంగా స్పందించి ఒక నివేదికను తయారు చేసి పంపాలని తెలిపారు.ఈ కార్యక్ర మంలో అసిస్టెంట్ కమిషనర్ వెంకటసుబ్బయ్య, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రైల్వే అండర్ బ్రిడ్జి పనులను పరిశీలించిన వైస్ ఎంపీపీ, ధ్వజారెడ్డి



**రైల్వే కోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలోని కే బుడుగుంటుపల్లి పంచాయతీ పరిధిలో జరుగుతున్న రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి పనులనుశనివారం రైల్వేకోడూరు ఉప మండల అధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఈ రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి పూర్తి అయితే దాదాపు 14 గ్రామా లకు పైగా సుఖమైన ప్రయాణం చేసుకోవచ్చని రాజంపేట పార్లమెంట్ సభ్యులుపెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి సహకారంతో ఈ బ్రిడ్జి పనులు మం జూరయ్యాయని అన్నారు. రానున్న రోజుల్లో త్వరగా ఈ పనులను పూర్తిచేస్తే ప్రజలకు ఎంతో సౌకర్యా వంతంగా ఉంటుందని అన్నారు. ఈ ప్రాంతంలో డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల, హైస్కూలు ఉన్నాయని ఎన్నో సంవత్సరాలుగా రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి కోసం ప్రజలు విద్యార్థులు ఎదురుచూస్తున్న తరుణంలో త్వరలోనే ఈ పనులు పూర్తి అయిన మరుక్షణమే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి ద్వారాప్రయాణంసాగుతుందన్నారు.ఈ కార్యక్రమం లో బూడిగుంటపల్లి సర్పంచ్ దార్ల చంద్రశేఖర్, యజ్ఞం చంద్రశేఖర్, బండారు మల్లి, బత్తల సుబ్రహ్మణ్యం,రమేష్,నాగేంద్ర, సెట్టిగుంట మైనార్టీ నాయకులు షఫీ, అనంతరాజుపేట మైనార్టీ నాయ కుడు ఎస్ ఏ షఫీ, ఉర్లగడ్డ పోడు వైసిపినాయకులు దమ్ము రఘు,ఓబుల్‌రెడ్డి, ఆర్‌విరమణ, దొంతి రెడ్డి రాజారెడ్డి, రమణారెడ్డి పాల్గొన్నారు.

# శ్రీ సౌమ్యనాథ సేవా ట్రస్ట్ సేవలు భేష్

**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండలంలో గల ప్రముఖ ప్రసిద్ధిగా ంచిన పుణ్యక్షేత్రం అయినా శ్రీ స్వామినాథ స్వామి ఆలయ నకు సమీపంలో ఉన్నశ్రీ సౌమ్యనాథ సేవా ట్రస్ట్ వారు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని కడప అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్ కె..ప్రత్యూష కుమారి సందర్శించి అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ట్రస్ట్ వారు గత కొన్ని సంవత్సరాలుగా ఆలయానికి వస్తున్న భక్తులకు మంచి రుచికరమైన భోజనాలు అందిస్తూ చేస్తున్నటువంటి సేవలు అమోఘమని ఆమెఅభినందించారుఅన్నారు.జడ్జిట్రస్ట్ కార్యదర్శి కే శైలేంద్రనాథ్, కోశాధికారి చక్రాల. రామసుబ్బన్న లు సన్మానించారు, ఈ కార్యక్రమంలో సుబ్బరామయ్య, చక్రాల సాయినాథ్, పెంచలయ్య కోర్టు సిబ్బంది పాల్గొన్నారు



జడ్జిని సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

# డొక్కా సీతమ్మ భోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి



విద్యార్థుల కు మధ్యాహ్నం భోజనం వడ్డిస్తున్న అధికారులు

**తంబళ్లపల్లె జనవరి 4 మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి సూచించారు. శనివారం స్థానిక జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి, ఎంఈఓలు త్యాగరాజు, నాగ సుబ్బరాయుడు,కాలేజీ ఇంచార్జ్ ప్రిన్సిపల్ వెంకట్రాముడు, ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలేజీలోని వంద మంది విద్యార్థులకు అధికారులు భోజనం వండించి భోజనం మెనూ ప్రకారం పరిశుభ్రత పాటించి రుచిగా, సుచిగా ఉండేలా చూడాలని కుకింగ్ కమిటీకిసూచించారు.హైస్కూల్‌హెడ్మాస్టర్‌శ్రీనివాసులు, కళా శాల చైర్మన్ రెడ్డి శేఖర్ రెడ్డి, అధ్యాపక బృందం, సీఆర్పీ సుధాకర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం అమలు



**కె.విపల్లి మేజర్‌న్యూస్ :** ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేయడానికి మరియు హాజరు ఫలితాలను మెరుగుపరచడానికి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న 1,48,419 మంది విద్యార్థుల కోసం 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం' పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా శనివారం స్థానిక ఏపీ ఆదర్శ పాఠశాల కె.వి పల్లిలో ఇంటర్మీడియట్ చదువుతున్నటువంటి 102 మంది విద్యార్థులు లబ్ధి పొందనున్నారు. ఈ కార్యక్రమాన్ని ఎంఈఓ రెడ్డి భాషా విద్యార్థులకు భోజనాన్ని వడ్డించడం ద్వారా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ రెడ్డి ప్రదీప్, ఇన్చార్జి ప్రిన్సిపల్ బాలాజీ మరియు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# క్రికెట్ సెలక్షన్‌లో ఉత్తమ ప్రదర్శన చూపిన విఎస్ఎన్ స్కూల్ విద్యార్థి

వికెట్ కీపర్‌గా ఎన్నికైన హేమంత్ కుమార్ రెడ్డి

**పీలేరు మేజర్‌న్యూస్ :** ఉమ్మడి చిత్తూరు జిల్లా పీలేరు మండలం చెందిన వి ఎస్ ఎన్ స్కూల్లో చదువుతున్న ఏడవ తరగతి విద్యార్థి కే హేమంత్ కుమార్ రెడ్డిశుక్రవారంవాయల్పాడునందుజీవిఎస్‌సిఎస్‌గ్రౌండ్ నందు జరిగినటువంటి అండర్ 12 చిత్తూరు డిస్టిక్ క్రికెట్ అసోసియేషన్ సెలక్షన్లో ఉత్తమ ప్రదర్శన తో చిత్తూరు జిల్లా టీం కు వికెట్ కీపర్‌గా ఎంపికయ్యారు. ఎంపికైనందున పీలేరు ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్రికెట్ కోచ్ నాగరాజ తగిన శిక్షణ ఇచ్చి ప్రోత్సహి ంచారు. ప్రత్యేకంగా సిడిసిఎ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్,కోచ్ అయినటువంటి సునీల్, సిడిసిఎ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఎంపికైనందుకుస్కూల్‌యాజమాన్యంతల్లిదండ్రులువిద్యార్థిని అభినందించారు.

# అన్నమయ్య జిల్లా (ఆక్టివిటీ సెక్రటరీ)గా ఎం సుబ్బరామరాజు నియామకం



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి విశేష సేవలంది స్తున్న , ఎం సుబ్బరామరాజుకి, అన్న మయ్య జిల్లా (ఆక్టివిటీ సెక్రటరీ)గా నియ మితులైన శుభతరుణంలో వారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపిన వైసిపినాయకులుశ్రేయోభిలాషులు మొదలగువారు

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

**ఒంటిమిట్ట మేజర్‌న్యూస్** :కడపజిల్లా రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్ట మండలం కొండ మాచుపల్లి గ్రామానికి చెందిన చింత గింజల. శకుంతల అనే మహిళ గత కొద్ది రోజుల కిందట రాజంపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి కొరకు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఈ నేపథ్యంలో అన్ని అర్హతలు కలిగిన బాధితురాలికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 23,920 రూపాయలు డబ్బు కేటాయించడం జరిగింది. ఈ సహాయ నిధిని చెక్కు ద్వారా శనివారం తన పార్టీ కార్యాలయంలో ఇన్చార్జి సుబ్రమణ్యం బాధిత కుటుంబానికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీలకతీతంగా పనిచేస్తూ ఎటువంటి పక్షపాతం లేకుండా ప్రతి ఒక్కరిని సమానంగా చూసుకుంటూ పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ రాష్ట్ర పాలన చేస్తున్నాడని పేద బడుగు బలహీన వర్గాలు అందరిని నిష్పక్షపాతంగా చూసుకుంటూ తమ కష్టసుఖాల్లో నేనున్నానంటూ భరోసా కలిగిస్తున్నాడని అన్నారు. కావున ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశాడు.



# కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయం: కె కె చౌదరి

**రైల్వే కోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలోని కే బుడిగుంటపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషదాయకమని రాష్ట్ర ఖాది గ్రామీణ పరిశ్రమల శాఖ చైర్మన్ కస్తూరి కోటేశ్వర చౌదరి అన్నారు. శనివారం జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన



అన్నారు. ప్రతి విద్యార్థి చదువుకొనే కళాశాల విద్యార్థులకు ఈ పథకం ఎంతో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి విజన్ గలిగిన నాయకులని ప్రతి విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఎన్నో సంస్కరణలతో కూడిన పథకాలను అమలు చేయడంలో నారా లోకేష్ కార్య దీక్షాపరులని కేకే చౌదరికొనియాడారు.రైల్వే కోడూరు నియోజక వర్గంలో జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కేకే చౌదరి కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం ఉమ్మడి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభకు వచ్చిన వివిధ సమస్యల అర్జీలు




**చిన్నమండెం మేజర్ న్యూస్ :** మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీలో శనివారంగ్రామసభనిర్వహించారుఈగ్రామసభకుకొత్తపల్లి గ్రామ పంచాయతీకి చెందిన శ్రీరాంనగర్ కాలనీ రోడ్లు కురవపల్లి బండ కాడ కురవపల్లి చెరువు ముందర కురవపల్లె వట్టం వాండ్లపల్లి గరువు పల్లె శ్రీనివాసపురం నేరేళ్ల వంక బంగారు వాండ్లపల్లి గ్రామానికి చెందిన రైతులు రేషన్ కార్డు సంబంధించి దారులు పక్కా గృహాలకు సంబంధించిన అర్జీలు పాసుబుక్కులు కొరకు భూమి ఆన్లైన్ అయినటువంటివి తదితర సమస్యలపై గ్రామసభలో అర్జీలు వచ్చినట్లు మండల రెవెన్యూ అధికారులు తెలిపారు ఈ గ్రామ సభలో పక్కా గృహాలకు 69 అప్లికేషన్లు రేషన్ కార్డులకు 26 ఎన్టీఆర్ భరోసా కొరకు 59 పంచాయతీరాజ్ సంబంధించి ఐదు అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు ని సదస్సుకు మండల అధికారులు స్పెషల్ అధికారి పంచాయతీ సెక్రెటరీ వీఆర్వోలు వెటర్నరీ అగ్రికల్చరల్ అధికారులు పాల్గొన్నట్లు తెలిపారు

# యూ.టీ.ఎఫ్.మహా సభలు జయప్రదం చేయండి

**నందలూరు మేజర్‌న్యూస్:**యూ.టీ.ఎఫ్..ఉపాధ్యాయ సంఘం ఆవిర్భవించి 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వర్ణోత్సవ మహాసభలు ఈ నెల 5 వ తేదీ నుంచి 8 వ తేదీ వరకు 4 రోజుల పాటు కాకినాడ లో నిర్వహిస్తున్నట్లు నందలూరు నాయకులు షేక్ రౌఫ్ బాష, హరనాథ్,రమేష్, కృపానందం,సుధాకర్, తెలిపారు.ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్య మంత్రి వర్యులు, ఉప ముఖ్యమంత్రి వర్యులు హాజరు కానున్నారని తెలిపారు.ఈ సందర్భంగా వేలాది మంది ఉపాధ్యాయులతో ర్యాలీ, మహిళా చైతన్య సభ, ప్రతినిధుల సభ, విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వించనున్నట్లు పేర్కొన్నారు. నంద లూరు నుండి 10 మంది హాజరవుతున్నట్లు తెలిపారు... ఈ సందర్భంగా శనివారం నాడు నందలూరు హై స్కూల్ లో యూ. టీ .ఎఫ నాయకులు కాలమాని పట్టికలు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆనంద్, కిరణ్ బాబు,ఇమామ్‌భాషా,రెడ్డన్న,నారాయణ,నరసింహులు,పాల్గొన్నారు.




# కుడుము శ్రీనివాసులు నివాసానికి విచ్చేసిన మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** బి.కొత్తకోట పట్టణానికి చెందిన టిడిపి నాయకులు కుడుము శ్రీనివాసులు నివాసానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి శనివారం వెళ్లి పరామర్శించారు.ఇటీవల కుడుము శ్రీనివాసులు తమ్ముడు కుడుము ఉదయ్ కుమార్ మరణించడం జరిగింది.వారి ఇంటికివెళ్లివారి కుటుంబ సభ్యులను పరామర్శించడం ధైర్యం కల్పించారు.ఈ సంద ర్భంగా మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కుడుము శ్రీనివాసులుకుటుంబంతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా గతంలో తంబళ్లపల్లె నియోజకవర్గం అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను వివరించారు.నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని కలవడానికి పెద్దఎత్తుననాయకులుతరలివచ్చారు.ఈకార్యక్రమంలో కుడుము శ్రీనివాసులు కుటుంబ సభ్యులతోపాటు బిజెపి కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అంధుల పాలిట లూయిస్ బ్రెయిలీ ఆరాధ్య దైవం



లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకల్లో ఎంఈఓ త్యాగరాజు

**తంబళ్లపల్లె జనవరి 4 మేజర్‌న్యూస్ :** అంథ విద్యార్థులకు ఆరు చుక్కల లిపి కనుగొన్న లూయిస్ బ్రెయిలీ వారి పాలిట ఆరాధ్య దైవమని మండల విద్యా శాఖఅధికారిత్యాగరాజుకొనియాడారు.శనివారంస్థానిక ప్రాథమిక పాఠశాలలో లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంథ విద్యార్థులు లూయిస్ బ్రెయిలీ లిపి ద్వారా విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి చేరి ఎంతోమంది ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. లూయిస్ బ్రెయిలీ కనుగొన్న లిపి నేడు అంద విద్యార్థులకు ఓ వరంలా నిలిచి ఆయన చరిత్ర పురుషుడుగా నిలిచారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 నాగ సుబ్బరాయుడు,హెడ్మాస్టర్ రెడ్డెప్పరెడ్డి, ఉపాధ్యాయులు కవితాబాయ్, వెంకట్‌కుమార్,ఐఈఆర్‌టిఅధ్యాపకులురేఖ, శ్రావణి విద్యార్థులు పాల్గొన్నారు.

# ముచ్చటగా మూడోసారి వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధిగా విశ్వనాథ రడ్డి



**రాజంపేట మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్ పార్టీ కార్యాలయం నుండి వచ్చిన ఉత్తర్వులు మేరకు పాపినేని విశ్వనాథ రెడ్డికు ముచ్చటగా మూడవసారిజిల్లాఅధికారప్రతినిధి గానిర్మిం చినందుకు శనివారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్‌రెడ్డిరాజంపేటశాసనసభ్యులుఅన్నమయ్య జిల్లా పార్టీ అధ్యక్షులుఆకేపాటిఅమ్మనాథరెడ్డి రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి వీళ్లునామీద నమ్మకముతో మూడోసారి జిల్లా అధికార ప్రతినిధిగా నిర్మించి నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే పార్టీకు అండగా ఉంటూ పార్టీ కొరకు కార్యకర్తలకు కలుపుకొని అందరి సలహా సూచనల మేరకు పార్టీ కోసం పనిచేస్తానని అన్నారు...

# వృత్తివిద్య నైపుణ్యాలను విద్యార్థినులు పెంపొందించుకోవాలి

– ఒకేషనల్ ట్రైనర్ మాళవిక స్వాతి




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** వృత్తి విద్య నైపుణ్యాలను విద్యార్థినులు పెంపొ ందించుకోవాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఒకేషనల్ ట్రైనర్ మాళవిక స్వాతి పేర్కొన్నారు.శనివారం చంద్ర కాలనీలోని గురుకుల పాఠశాల విద్యార్థినులు ఇండస్ట్రీ విజిట్ నిర్వహించగా ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాళవిక స్వాతి మాట్లాడుతూ 9,10వ తరగతి, ఇంట ర్మీడియట్ విద్యార్థినులకు అప్పియరల్ సబ్జెక్టు ఉందని,దీంతో పట్టణం లోని ఇండస్ట్రియల్‌ఎస్టేట్ బి అప్పియరల్ కంపెనీలో కుట్టు మిషన్లు ద్వారా దుస్తులు ఉత్పత్తి,రైస్ మిల్లు,డెనిం పరిశ్రమలు సందర్శించి పలు అంశాలపై అవగాహన కల్పించామన్నారు.ఇందుకు సర్వ శిక్ష అభియాన్ ద్వారా ఒకేషనల్‌ట్రైనింగ్ఇవ్వడంజరుగుతుందన్నారు.విద్యార్థులువిద్యతోపాటు వృత్తి విద్యా నైపుణ్యాలపై అవగాహన పెంచుకొని,భవిష్యత్తులో ఒకేషనల్ కోర్సు ఎంచుకోవచ్చు నన్నారు.ఇండస్ట్రియల్ విజిట్ కు అనుమతి ఇచ్చిన గురుకుల పాఠశాలప్రిన్సిపల్‌పరిశ్రమనిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

**రామాపురం మేజర్‌న్యూస్:** గ్రామాలలో భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు చేపట్టిందని తహసీల్దార్ రామాంజనేయులు అన్నారు. మండలంలోని హాసనపురం లోశనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇలాంటి భూ సమస్యలు ఉన్న పరిష్కరించుకోవడానికి ప్రజలు రెవిన్యూ సదస్సను వినియోగించుకోని పరిష్కరించుకోవాలన్నారు. భూమి కొలతలు తక్కువఉన్న ఆన్లైన్ సమస్యలు ఉన్న రిసర్వే లో భూమి తక్కువ చూపించిన వన్ బి అడంగల్ ఇతర సమస్యలున్న ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరిస్తామన్నారు. అనంతరం గ్రామ ప్రజలు తమ భూ సమస్యలపరిష్కారం కోసం అర్జులు అందజేశారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు మాజీ జెడ్పిటిసి నాగ సుబ్బారెడ్డి. సహదే వరెడ్డి. సురేంద్ర రెడ్డి. దేవదర్శన్ రెడ్డి. రవి కుమార్ రెడ్డి. రఘునాథరెడ్డి. శ్రీకాంత్ రెడ్డి. గంగిరెడ్డి. అన్నయ్య. సచివాలయ సిబ్బంది కార్యకర్తలు రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న తహసీల్దార్ రామాంజనేయులు

# డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**ములకలచెరువు,మేజర్‌న్యూస్:** తంబళ్లపల్లి నియోజకవర్గంములకలచెరువు మండలం ములకలచెరువు ప్రభుత్వ జూనియర్ కాలేజీ నందు శనివారం కూటమిప్రభుత్వం ఏర్పాటుచేసిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని ప్రారంభించేందుకు విచ్చేసినగౌరవ రవాణా శాఖ క్రీడా శాఖ మంత్రి మండిపల్లిరాంప్రసాద్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా స్వాగతం పలికిన తంబళ్లపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పోతుల సాయినాథ్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి. కార్యక్రమంలో మంత్రిరాంప్రసాద్ రెడ్డి, పోతుల సాయినాథ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి విద్యార్థులతో కలిసి భోజనం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# గ్రామజ్యోతి సొసైటీ,ది మూమెంట్ ఇండియాలచే అభినందన సభ

## - ముఖ్య అతిథిగా హాజరైన మదనపల్లె ఏడీజే అబ్రహం




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** గ్రామజ్యోతి సొసైటీ,ది మూమెంట్ ఇండియా ఏ21 సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని అక్షయ హోటల్ నందు అభినందన సభ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి.అబ్రహం ఏడీజే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అక్టోబర్ 19వ తేదీ 2024 సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా నిర్వహించబడిన వాక్ ఫర్ ఫ్రీడమ్ శాంతియుత ఉద్యమంలో భాగంగా మన భారతదేశంలో కూడా ఏ21 మరియు మూమెంట్ ఇండియా ముంబై వారి సౌజన్యంతో మదనపల్లిలో సదరు ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఇందులో సుమారు 2500 మంది పాల్గొనడం జరిగిందన్నారు.గ్రామజ్యోతి సొసైటీ మదనపల్లి ద్వారా మన దేశంలోని ఏడు రాష్ట్రాలలో 52 ప్రదేశాలలో స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యులతో ఈ కార్యక్రమం వేలాది మందితో స్వచ్ఛందంగా ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు.ఈ నేపథ్యంలో గ్రామజ్యోతి సొసైటీ భాగస్వాములుగా దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకుగాను మా భాగస్వాములకు జనవరి 4,2025న ఒక్క నిరాడంబర కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.అందులో భాగస్వాములైన 52 స్వచ్ఛంద సంస్థలతోపాటు మూమెంట్ ఇండియా ముంబై మరియు ఏ 21 సంస్థల ప్రతినిధులైన శ్యాంకోష్ పెలేషియా ఎర్నిస్ట్ లిస్ట్ వారి బృంద సభ్యులు పాల్గొన్నారు.ఈ సభలో అందరిని అభినందించి చిరు సన్మానం చేశారు.

ఈ కార్యక్రమంలో మదనపల్లె ఏడి జె అడిషనల్ డిస్టిక్ట్ సెషన్స్ జడ్జ్ అబ్రహం,మదనపల్లె ముంబై నుంచి విచ్చేసిన శ్యామ్ కోసి వారి బృందం బీటీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ వై.ఎస్.మునిరత్నం,కొట్టారు కదా కేరళ నుండి హాజరైన యుఆర్ఐ సౌత్ ఇండియా కోఆర్డినేటర్ అబ్రహం,ప్రొఫెసర్ సహకార భారతి అధ్యక్షులు శ్రీనివాసరావు,సుభద్ర,ప్రభాకర్ రావు,విష్ణు,ఇల్లంగిరణ్ ప్రశాంత్ కర్ణాటక తదితరులు విజయవంతం చేశారు.ఈ కార్యక్రమానికి సహాయ,సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా గ్రామ జ్యోతి సొసైటీ,మూమెంట్ ఇండియా ఏ 21 తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు సుభద్ర తెలిపారు.

# మేకల వెంకటరమణ కుటుంబాన్ని ఆదుకుంటాం

## -మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



**గాలివీడు, మేజర్ న్యూస్:**ప్రమాదవశాత్తు కిందపడి మరణించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త మేకల వెంకటరమణ అలియాస్ కొర్లకుంట వెంకటరమణ31 కుటుంబాన్ని ఆదుకుంటామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సి సి పల్లె పంచాయతీ ఎర్రదొడ్డిపల్లి కు చెందిన మేకల వెంకటరమణ అలియాస్ కోర్లకుంట వెంకటరమణ శుక్రవారం తన ఇంటి దగ్గర ప్రమాదవశాత్తు కిందపడి కిందపడి మరణించాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న మంత్రి సోదరుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి శనివారం ఎర్రదొడ్డిపల్లి కు చేరుకొని మృతుడు వెంకటరమణ మృతదేహానికి పూలమాలల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతుడు వెంకటరమణ లేని లోటు పార్టీకి తీరని లోటుని కొనియాడారు అనంతరం అతని అంత్యక్రియలకు 15000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పంధికుంట రెడ్డప్ప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన ఇన్చార్జి ప్రిన్సిపల్






**కలికిరి మేజర్ న్యూస్ :** మహల్ ఉర్దూ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఇన్చార్జి ప్రిన్సిపాల్ నాగ సురేష్ ప్రారంభించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో ప్రభుత్వం ప్రారంభించిన మధ్యాహ్న భోజన స్కీం ను గవర్నమెంట్ ఉర్దూ జూనియర్ కాలేజ్, మహల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, కలికిరి లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని ప్రారంభించి విద్యార్థులకు ఆహారాన్ని పంపిణీ చేశారు. ఇస్కాన్ నుంచి సరఫరా అయిన భోజనం ను కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ నాగ సురేష్, విజయ్ కుమార్ లు ప్రారంభించారు. కళాశాల లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు భోజనం తినడానికి కోసం స్థాయిన్లెస్ కంచాలు, మరియు గ్లాస్ లను పంపిణీ చేశారు. భోజనం తో పాటు ఉడికించిన గుడ్లు వడ్డించారు.ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు మస్తాన్ వలి, షకీల్ అహ్మద్, బాషా హుస్సేనీ, భార్కతుల్లా, ఇస్మాయిల్ ఖాన్, అయూబ్ ఖాన్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ సిపి అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షురాలుగా ఎర్రపరెడ్డి అజంతా రాణి



**సుండుపల్లి మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు అన్నమయ్య జిల్లాకు సంబంధించిన వివిధ నియమాలు చేపడుతూ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ చేసింది అందులో భాగంగా 6 మంది వైస్ ప్రెసిడెంట్లను ఎన్నుకొనగా అందులో రాజంపేట నియోజకవర్గ సుండుపల్లి మండలంకు చెందిన ఎర్ర రెడ్డి అజంతరాణిని కూడా వైస్ ప్రెసిడెంట్గా ఎన్నుకోవడం జరిగింది.

# రామన్నతులపల్లిలో లోమడ గురుడు మృతి



**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని రామన్నోతలపల్లి గ్రామంలో డిసెంబర్ 31 రోజున ఆ గ్రామంలో యువకుల మధ్య ఘర్షణలకు దిగి గొడవలు జరిగి లోమడ గురుడు (18) గురుడు గాయాల పాల కావడంతో వారి తల్లిదండ్రులు హటావోటిన పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా సీరియస్ గా ఉంది రిమ్స్కు వెళ్ళమని డాక్టర్లు తెలపగా రిమ్స్ లో డాక్టర్లు ఇక్కడ కూడా ట్రీట్మెంట్ లేదు కర్నూలు తీసుకువెళ్లండి అనగా కర్నూల్ ప్రైవేట్ హాస్పిటల్ కి తీసుకువెళ్లారు.అక్కడ చికిత్స పొందుతూ ఉండగా లింగాల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్టు ఎస్సై మధుసూదన్ రావు తెలిపారు. వారి వివరాల ప్రకారం లోమడు సూర్యుడు ఫిర్యాదు మేరకు డిసెంబర్ రాత్రిఇంటి ఆలస్యంగా రావడంతో తల్లిదండ్రులు మందలించడంతో పురుగుల మందు సేవించి ఆత్మహత్య ప్రయత్నం చేసినట్టు పోలీస్ స్టేషన్లో జనవరి 2వ తేదీ ఫిర్యాదు చేశారని వారు అన్నారు. లోమల గురుడు హాస్పిటల్లో చికిత్స పొందుతూ జనవరి 3వ తారీకు మరణించినట్టు తెలిపారు.మృతదేహాన్ని ఇంటికి తీసుకురావడంతో వారి బంధువులు తల్లిదండ్రులు మళ్లీ రెండోసారి పోలీస్ స్టేషన్ కు వెళ్లి కొందరు యువకులు కొట్టడంతోనే గురుడు చనిపోయినట్టు మళ్లీ కేసు నమోదు చేశామన్నారు.ఎస్సై మధుసూదన్ రావు మాట్లాడుతూ పోస్టుమార్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని అన్నారు.

# ఉచిత టైలరింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోండి

## -ఇన్చార్జి ప్రిన్సిపాల్ నాగరాజు



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె టి ఎన్ వెంకట సుబ్బారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ఐటిఐ లో ఏర్పాటుచేసిన ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఇన్చార్జి ప్రిన్సిపాల్ నాగరాజు పిలుపునిచ్చారు. ప్రభుత్వం నిరుద్యోగ యువతకు శిక్షణతో పాటు ఉపాధి కల్పనా నిమిత్తం తంబళ్లపల్లె నియోజకవర్గం లో స్కిల్ హబ్ ఏర్పాటు జరుగుతుందన్నారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పడే స్కిల్ హబ్ సెంటర్లో టైలరింగ్ కోసం ఆసక్తిగల మహిళలు 15 నుండి 45 ఏళ్ల వయసు లోబడిన వారు ఈనెల 8వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. ఇతర వివరాలకు స్కిల్ హబ్ కోఆర్డినేటర్ చౌడయ్య 9618655759 ఫోన్ నెంబర్ను సంప్రదించాలన్నారు.

# ఎదురెదురుగా రెండు కార్లు ఢీ...

**రైల్వే కోడూరు (రూరల్) మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలోని రెడ్డి పల్లి చెరువు కట్టమీద శనివారం రోడ్డు ప్రమాదంలో రెండు కార్లు ఎదురుకెదురుగా ప్రమాదం శాత్తు ఢీకొనడంతో,ఆ రెండు కార్లకు ఉన్న పలంగా బెలూన్లు తెరుచుకోవడంతో కారులో ఉన్నవారికి ప్రమాదం తప్పింది. జాతీయ రహదారులు గుంతలు ఎక్కువగాఉన్న సందర్భంలో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపణ. గుంతలను పూడ్చేవారు ఎవరని వీటికి దిక్కెవరని అపోహలు లేకపోలేదు. తిరుపతి నుంచి కడపకు వెళు తున్న కారు ఎదురుగా వస్తున్న మరో కారు ఢీ కొట్టింది. రెండు కారులో ఉన్న ఇరువురికి స్వల్ప గాయాలతో ఎట్టకేలకు బయటపడ్డారు. ఓబులవారిపల్లి ఎస్సై మహేష్ నాయుడు ఘటనా స్థలానికి చేరుకొని కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

